# శ్రీ సహస్ర లింగార్చన పూజా విధానము

(& మహన్యాస పూర్వక ఏకాదశవార/ఏకవార రుద్రాభిషేక విధానములు,
అరుణము, స్వాధ్యాయ బ్రాహ్మణము, తైత్తిరీయ ఉపనిషత్తులు, స్తోత్రములు మొ॥)



ఓం నమశ్శివాయ చ శివతరాయ చ ॥

శ్రీ వేదభారతి, హైదరాబాద్

# శ్రీసహస్ర లింగార్చన
# పూజా విధానము

**(& మహన్యాస పూర్వక ఏకాదశవార/ఏకవార రుద్రాభిషేక విధానములు, అరుణము, స్వాధ్యాయ బ్రాహ్మణము, తైత్తిరీయ ఉపనిషత్తులు, స్తోత్రములు మొ॥)**


సంకలనం :

**కీ॥శే॥ బ్రహ్మశ్రీ వాయువేగుల భాస్కరశర్మ**

నిర్వహణ :

**బ్రహ్మశ్రీ కూనపులి వేంకటాచలపతిశర్మ**



శ్రీ వేదభారతి

హైదరాబాద్

2017

# విషయసూచిక


| విషయము | పేజి |
|---|---|
| మలి ముద్రణకు ప్రస్తావన | vii |
| ముందుమాట | viii |
| "శివో నస్సుమనాభవ" | x |
| గమనికలు | |
| 1. సహస్రలింగార్చన పూజావిధానము | xiv |
| 2. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక విధానము | xv |
| 3. మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేక విధానము | xvii |
| శ్రీ సహస్రలింగార్చన పూజావిధానము ప్రారంభము | 1 |
| మహాసంకల్పము | 5 |
| కలశ పూజ (ఆచమనము చేయని పూజాపాత్రకు) | 8 |
| పసుపు గణపతి పూజ | 9 |
| శ్రీ వినాయక షోడశ నామావళి | 14 |
| "వేదవేద్య" అష్టోత్తరశత నామావళి | 14 |
| ఉద్వాసన | 21 |
| మృత్తికా గ్రహణవిధి | 22 |
| మహన్యాసము | 24 |
| అఖండ దీపారాధన | 68 |
| అభిషేక జల కలశపూజ | 74 |
| శంఖపూజ | 75 |

| | |
|---|---|
| ఘంట పూజ | 77 |
| పూజాసంకల్పః | 78 |
| శివలింగమును, హృదయమును బిల్వదళములతో స్పృశించుట | 81 |
| ఆవాహనము | 83 |
| పీఠపూజ | 84 |
| ఆవరణపూజ (16 ఆవరణలు) | 87 |
| సద్యోజాత విధాన పూజ | 88 |
| పరివార దేవతా ఆవాహనము, స్థాపన | 118 |
| సమష్టిపూజ | 120 |
| అభిషేక భాగము | 133 |
| పఞ్చామృతస్నానమ్ | 134 |
| అభిషేక ప్రారంభః | 141 |
| నమకః | 142 |
| చమకః | 150 |
| ఆవృత్తి పూజ (1 నుండి 10 ఆవృత్తుల వరకు పూజ) | 155 |
| 2వ ఆవృత్తి నుండి 11వ ఆవృత్తి వరకు సంకల్పము | 158 |
| పురుషసూక్తమ్ | 159 |
| శ్రీసూక్తమ్ | 163 |
| మన్యుసూక్తమ్ | 167 |
| దశ శాంతయః | 169 |
| సామ్రాజ్యపట్టాభిషేకః | 175 |

శ్రీ బిల్వాష్టోత్తర శతనామపూజా 184
శ్రీ రుద్రత్రిశతి 195
శ్రీ లలితా సహస్ర నామావళిః 206
శ్రీ లలితాష్టోత్తరశత నామావళిః 233
శ్రీ దేవీ ఖడ్గమాలా నామావళిః 238
శ్రీ లలితా త్రిశతి నామావళిః 242
మంత్రపుష్పమ్ 254
ప్రదక్షిణనమస్కారాః 265
ఉమామహేశ్వర పరాక్‌లు 266
పరివార దేవతార్చనము 271
శంఖతీర్థము, తీర్థగ్రహణము 272
ఉద్వాసన 273
స్వస్తి వచనములు 274
అరుణప్రశ్నః 276
స్వాధ్యాయ బ్రాహ్మణః 305
శీక్షావల్లి 320
ఆనందవల్లీ 311
భృగువల్లీ 316
స్తోత్రములు 321

# మలి ముద్రణకు ప్రస్తావన



భారతదేశంలోను, ఖండాంతరాలలోను ఉన్న శివారాధకులు అభిమానించే "శ్రీసహస్రలింగార్చన పూజావిధానము" గ్రంథము మంత్ర రూప పరమశివునికి ఒక అపూర్వ మణిహారము. ఈ పూజావిధాన గ్రంథము స్వల్పకాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన కారణంగా నాలుగు ప్రచురణలు ఇంతకు ముందు ముద్రించడం జరిగింది. అచ్చు వేసిన ప్రతులు శీఘ్రముగానే ప్రచారంలోకి వెళ్ళిన కారణంగాను, ఇంకా ఎంతో మంది భక్తులు ఆకాంక్షిస్తూ ఉండడం మూలంగాను, ఇప్పుడు ఐదవ ముద్రణకు వెళ్ళే అవకాశం ఏర్పడింది.

ఈ గ్రంథం ప్రతిని శృంగేరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతీతీర్థస్వామివారు ఆవిష్కరించడం జరిగింది. వారికి మా కృతజ్ఞతాపూర్వక సాష్టాంగ ప్రణామములను సమర్పించుకొనుచున్నాము.

పరమశివుని అనుగ్రహాన్ని మరింతగా వృద్ధిచేసే మరిన్ని వేదమంత్ర భాగాలను (అరుణప్రశ్న, స్వాధ్యాయబ్రాహ్మణము, తైత్తిరీయోపనిషత్తులు, మొ॥నవి) ఈ గ్రంథములోనే పొందుపరచడం జరిగింది. శివపూజా ధురంధరులగు భక్తజనావళి వీటిని అవకాశమునుబట్టి వినియోగించుకొనగలరని భావిస్తున్నాము.

పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహరూపమైన ఈ గ్రంథాన్ని ఇంతకు ముందు ముద్రించుటలో పాల్గొనిన మహానుభావులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ పంచమ ముద్రణను ప్రోత్సహించి, ఆర్థిక సహాయాన్ని అందించిన వదాన్యులకు, వారి కుటుంబ సభ్యులకు సర్వదేవాత్మక శ్రీ మహాత్రిపుర సుందరీ సమేత శ్రీ పరమశివుడు సంపూర్ణ అనుగ్రహమును ప్రసాదించుగాక అని ప్రార్థిస్తున్నాము.

॥ మంగళం మహత్ ॥

**శ్రీ వేదభారతి** ఇట్లు

హైదరాబాద్ **బ్రహ్మశ్రీ కూనపులి వేంకటాచలపతిశర్మ**

శ్రీ దుర్ముఖినామ సంవత్సర మాఘ బహుళ చతుర్దశి, **"మహాశివరాత్రి" 24-02-2017**



ఓం శ్రీ గణేశాయ నమః

# ముందుమాట

**"లింగ మనగా "లీయతే గమ్యతే ఇతి లింగః".**
**"లిం" లీయతి, "గం" గమయతి.**

"ఈ జగత్తు దేనియందు సంచరించి, దేనియందు లయం చెందుతుందో అదే లింగము. దీని మొదలు ఏదో, చివర ఏదో చెప్పటానికి వీలుకాదు. కనుక, ఆద్యంతములు లేనిదే లింగము. లింగ తత్త్వమే–ఆత్మ. కనుక ప్రతి దేహమందు ఆత్మ అనే లింగము ఉంటున్నది. ఆ లింగస్వరూపుడే శివుడు. అగమ్యము, అగోచరమైన దివ్యతత్వమును గ్రహించుటకు నిదర్శనముగా లింగము ఉద్భవించుచున్నది. లింగం అనంత నిరాకార పరబ్రహ్మమునకు చిహ్నము."

రుద్రుని గూర్చి జప, హోమ, తర్పణ, అభిషేక, అర్చనములను ఒనరించుటకై కృష్ణయజుర్వేదము (తైత్తిరీయ సంహిత) నందు చతుర్ధకాండమున పంచమ, సప్తమ ప్రపాఠకములలో నమక, చమకములు అను వేద మంత్రభాగములు కలవు. నమకమునకు చమకము శాంతి పాఠము. కావున నమక చమకములు కలసి రుద్రాధ్యాయమని మన దేశమున వ్యవహరించబడుచున్నవి.

"లింగార్చన మొనర్చు మానవుడు తనమనమునందు ఏయే కోర్కెలను కోరుకొనునో, నా యనుగ్రహముచే వానిని తప్పక పొందగలడు" అని శివుడే సెలవిచ్చి యున్నాడు. భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసులు, మహాలింగార్చనను జూచి పారిపోవుదురనుటలో ఎట్టి సందియము లేదు.

కీ॥శే॥ శ్రీవాయువేగుల భాస్కరశర్మగారు శ్రీ చక్రార్చన, సహస్ర లింగార్చన మొదలగు వైదిక కార్యక్రమములను అకుంఠిత దీక్షతో నిర్వర్తించేవారు. ఇవికాక, యతి పాదపూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వర్తించేవారు.

శ్రీ భాస్కరశర్మగారు సంకలనం చేసిన **"శ్రీ సహస్ర లింగార్చన పూజావిధాన"** గ్రంథ వ్రాతప్రతి ఆధారంగా, వారి తదనంతరం, మిత్రులందరము కలిసి ప్రతి సంవత్సరము కార్తికమాసము నందు, మహాశివరాత్రి పర్వదినమున ఇప్పటి వరకు సుమారు ఒక **శత సహస్రలింగార్చనలు** (కొన్నిసార్లు కుబేర, మన్యుపాశుపత, పంచ కాఠకములతో) చేసియున్నాము.

శ్రీ భాస్కరశర్మగారి తదనంతరం, సుమారు మూడు దశాబ్దముల నుండి, బ్రహ్మశ్రీ కూనపులి వేంకటాచలపతిశర్మ గారి ఆధ్వర్యవములో, వారి ఆశీస్సులతో భక్తి, శ్రద్ధలతో నిర్విఘ్నంగా నిర్వహించడం జరుగుచున్నది. వారికి మా కృతజ్ఞతాభివందనములను తెలుపుకొనుచున్నాము.

"శ్రీ వేదభారతి" వ్యవస్థాపకులు, "వాచస్పతి", "సంస్కృతమిత్ర" డా॥ రేమెళ్ల అవధానులు గారిని కలసి, ఈ గ్రంథము గురించి వివరించి, "మీ అమూల్యమైన పరిజ్ఞానంతో ఈ గ్రంథమును పరిశీలించండి" అని అడిగినదే తడవుగా, స్నేహపూర్వకంగా, సోదరభావముతో, ఎంతో సమర్థవంతముగా ఈ గ్రంథమును పరిశీలించారు. వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

ఈ గ్రంథరాజం భారతదేశంలోనూ, ఖండాంతరములందున్న వైదిక కర్మలనాచరించు వారందరికి మకుటాయమైన మణిహారం. సహృదయులైన భక్తులు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో, నిష్కామంగా శ్రీ మహాత్రిపురసుందరీ సమేత శ్రీ పార్థివ మహాలింగ పరమశివుని అర్చించువారికి ఫలితము అమోఘము.

ఈ పుస్తక ప్రచురణకు పరిశీలించిన గ్రంథములు – శైవోత్సవ రత్నాకరం (ఉత్తరభాగం), యాజుష స్మార్త మన్త్ర పాఠము, శివపూజ, చల్లావారి మహన్యాసాదికము, మొదలైనవి. ఈ పుస్తకము నెంత శ్రమపడి ముద్రింపించినను ప్రమాదవశమున కొన్ని స్ఖాలిత్యము లుండవచ్చును. అందుకు క్షమార్హులము.

హైదరాబాద్,
ది. 30.12.2005

ఇట్లు
**గంటి వేణుగోపాలరావు**



'శ్రీవేదభారతి'
H Block-34, మధురానగర్,
హైదరాబాద్ - 500 038.
ఫోన్ : 040-23812577, 9849459316
E-mail:shrivedabharathi@gmail.com
www.shrivedabharathi.in

"వాచస్పతి", "సంస్కృతమిత్ర"

**డా॥ రేమెళ్ళ అవధానులు**
M.Sc.,(Nuclear Physics), M.A., Ph.D. (Sanskrit),
M.A., Ph.D. (Jyothisha), D.Litt. (Hon.)
Dy. Director (Computers) (Retd), NIMS, Hyderabad

# "శివో నస్సుమనాభవ"

(శివుడు మా యెడల ప్రసన్నుడుగా ఉండుగాక)

"వేదశ్శివశ్శివో వేదో వేదాధ్యాయీ సదాశివః" అంటే - వేదమే శివుడు, శివుడే వేదము. నిత్యం వేదాధ్యయనం చేసేవాడు సదాశివుడే అని అర్థం. ఎంతో స్ఫూర్తిమంతమైన ఈ వాక్యాన్ని విన్నాక వెంటనే అనిపిస్తుంది వేదానికి శివునికి గల సంబంధం గురించి సంగ్రహంగానైనా తెలుసుకోవాలని.

కృష్ణయజుర్వేదానికి చెందిన తైత్తిరీయ విద్యారణ్య భాష్య భూమికలో మొట్టమొదటగా తీసుకోబడిన విషయం - "నను కోఽయం వేదః?" (అసలు, వేదం అంటే ఏమిటి?). వేదం అనే పదానికి అనేక అర్థాలు ఉన్నా, అక్కడ చెప్పబడింది - "ఇష్టప్రాప్తి అనిష్టపరిహారయోః అలౌకికానుపాయాన్ యో గ్రంథః వేదయతి స వేదః" ప్రతిజీవి కోరుకొనేవి రెండే రెండు - తను కావాలని కోరుకొన్న వాటిని పొందడం, తనకు ఇష్టంలేనివానిని వదల్చుకోవడం. మంచి చదువు, ఐశ్వర్యము, మంచి ఉద్యోగం మొదలయినవి కావాలని కోరుకొనేవి. అనారోగ్యం, దారిద్ర్యం, శత్రుత్వం మొదలయినవి ఉండకూడదని భావించేవి. ఈ రెండిటిని సాధించుకోవడానికి ప్రతిజీవి లౌకిక ఉపాయాలను ఆధారంగా చేసుకొని ప్రయత్నాలనన్నిటినీ చేస్తాడు. ఆ ప్రయత్నాలు ఫలించవచ్చు. ఫలించకపోవచ్చు. ఫలించనపుడు నిరాశచెందే

అవకాశం ఉంది. అట్లా నిరాశ చెందకుండా, కావలసిన ఫలితాలను పొందడానికి అలౌకికమయిన ఉపాయాలను తెలియజేసే గ్రంథాలే వేదాలు.

ఈ వేదాలలోని "సత్యం, శివం, సుందరం" వంటి శబ్దాలు (పదములు) నిత్యసత్య స్వరూపుడయిన పరమాత్మను అనేక విధాలుగా వర్ణిస్తాయి. ఈ పదములు వేదంలో అనేకం ఉన్నాయి. అనేక ప్రకరణాలలో ఉన్నాయి. ఒక్కొక్క శబ్దం ఒక్కొక్క విశిష్టలక్షణాన్ని బోధిస్తుంది. అందుచేతనే పరమాత్మను "వేదవేద్యుడు" అంటారు. పరమాత్మ అనుగ్రహం పొందడానికి వేదపారాయణ చక్కని సాధనం. వేదమంత్రాల వినియోగంతో నిర్వహించబడే అశ్వమేధాది సర్వశ్రేష్ఠ యజ్ఞాల ఫలితాన్ని వేదపారాయణద్వారా పొందవచ్చని పెద్దలు అంటారు. అది వేదశబ్దము యొక్క ఘనతను సూచిస్తుంది.

అతికఠోరమైన వేదవిద్య అందరికి సాధ్యంకాదు. వేదపారాయణ కూడా ఇంటింటా నిత్యం సాధ్యంకాదు. అందుకే వేదవేద్యుడయిన పరమాత్మను సులభమైన ప్రముఖమైన వేదశబ్దాలతో ఏడాదికొక్కసారైనా మనసారా అర్చనచేసుకొని అందరూ తరించాలని ఆశ.

కృష్ణ యజుర్వేదములో నాల్గవ కాండలోని 5వ పన్నాన్ని 'నమకం' అంటారు, 7వ పన్నంలో కొంత భాగాన్ని 'చమకం' అంటారు. మనము జన్మ జన్మాంతరాలలో తెలిసి, తెలియక చేసిన మహాపాపములకు ఉగ్రుడయిన రుద్రరూపుడయిన పరమాత్మను శాంతింపజేసి, ప్రసన్నునిగా చేసుకొనే మంత్రాల సమూహమే ఈ నమక చమకాలు. నమకంలో మొదటి అనువాకాలలో రుద్రుడు ఒక్కడే అని సంబోధించిన వేదం, అదే నమకంలో చివరి అనువాకాలలో "సహస్రాణి సహస్రశో యే రుద్రా అధి భూమ్యామ్" అని వేలాదిమంది రుద్రులు అని కూడా సంబోధిస్తుంది. మరి ఈ రెండు వాక్యాలు పరస్పర విరుద్ధములు కావా? అని సంశయం కలుగవచ్చు. సగుణారాధనలో అనేక రూపాలలో భాసించే రుద్రుడు, నిర్గుణారాధనలో "సర్వం ఖల్విదం బ్రహ్మ" అనే వేదాంతవాక్యం ద్వారా అద్వైత స్వరూపుడైన శివుడు ఒక్కడే అనే అమూల్య సత్యాన్ని ప్రతిపాదిస్తుంది ఈ వేద మంత్రరాజము. రుద్రుని యొక్క రూపాలు – ఒకటి అయినా అనేక మయినా

– రౌద్రాన్ని చూపడానికి నిత్యం సంసిద్ధంగా ఉంటాయి. అటువంటప్పుడు మన సమస్యలకు పరిష్కారం సాధించుకోవడానికి ఎవరిని శరణువేడుకోవాలి?, ఎట్లా వేడుకోవాలి?, ఏమి కోరుకోవాలో కూడా తెలియజేసింది ఈ రుద్రాధ్యాయం.

ప్రాపంచిక జీవనంలో నిస్సహాయస్థితిలో ఉండే మనలాంటి సామాన్య ప్రజలకు తిరిగి ఊపిరి అందించి, మన లౌకిక సమస్యల వలయాలలోంచి బయట పడడానికి, అదేసమయంలో శాశ్వతంగా మనల్ని కట్టి పడవేస్తున్న కర్మబంధాలను త్రెంచుకోవడానికి మార్గము ఒక్కటే – సర్వేశ్వరుణ్ణి శరణువేడటం – అందుకే అంటుంది వేదమాత "నమస్తారాయ" (తరింపజేసే రుద్రునికి నమస్కారము) అని. దీనినే మనం ఈ క్రింది శ్లోకాల ద్వారా ప్రార్థిస్తాము.

యాని కాని చ పాపాని జన్మాంతరకృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥
పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవః
త్రాహి మాం కృపయా దేవ శరణాగతవత్సల ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వర ॥

పైన పేర్కొన్న ఆత్మ ప్రదక్షిణ నమస్కార శ్లోకాల ద్వారా మనం ప్రార్థించేది "శరణాగతి" మాత్రమే. అయితే పాపోఽహం, పాపకర్మాఽహం వంటి పదాల ద్వారా 'పాప' శబ్దాన్ని అనేకసార్లు అంటూంటే, మనలో మనకే అనిపిస్తుంది–ఇంత పాపం చేశామా అని. పాపము అంటే సంసార బంధాలను వృద్ధిచేసే కర్మలని అర్థం చేసుకోవాలి. వేదాంతశాస్త్రంలో ఒకచోట అంటారు – పుణ్యం కూడా ఒక రకమైన పాపమే అని– కారణం–అది కూడా ఒక రకమైన బంధాన్ని ఏర్పరుస్తుంది కనుక. పాపం ఇనుప సంకెళ్ళు అయితే పుణ్యం బంగారు సంకెళ్ళు. **అందుకే పుణ్య పాపాలను అజ్ఞానానికి మారు పేర్లు అంటారు. ఆ రెండూ కూడా వద్దనే స్థితి రావాలి మనకు.అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రసాదించమని వేడుకోవాలి. అది నిరంతరం శివారాధన**

**ద్వారా మాత్రమే లభ్యం అంటారు మహర్షులు.** ("జ్ఞాన మిచ్ఛేత్ మహేశ్వరాత్") దానికి రాజ మార్గం ఈ **"సహస్రలింగార్చన పూజా విధానము".**

ఇటువంటి అత్యద్భుత మంత్రరాజముల సమన్వయ వినియోగ పద్ధతిని యేర్పరచిన మన మహర్షులకు, దానిని సంప్రదాయబద్ధంగా ఆచరించి మనకు పరంపరగా అందించిన మన గురువులకు, పూర్వులకు ఏమి ఇచ్చినా ఋణం తీరదు.

ఈ గ్రంథాన్ని వినియోగించే సందర్భంలో కొన్ని సూచనలను గమనించగోరిక. తెలుగు లిపిలో, అచ్చులలో 'ఎ', 'ఏ' అను రెండు అక్షరములు ఉండగా సంస్కృతలిపిలో ఒక్క అక్షరం మాత్రమే ఉంది. అందుచేతనే పూర్వపు ముద్రణలలో "యెనెదం" అని, "యేనేదం" అని కూడా కనిపిస్తాయి. అటువంటి సందర్భాలలో ఆ రెండిటిలో ఏదివ్రాసినా, సరిగానే తీసుకోవాలి.

అదేవిధంగా, ఇపుడు వ్యావహారిక భాషకు మాత్రమే అలవాటు పడిన మనం 'లింగము' అని వ్రాసినా 'లిఙ్గము' గానే తీసుకోవాలి.

ఇంత చక్కని సాధనాన్ని పరమ కారుణ్య దృష్టితో సర్వజనులకు అందుబాటులో ఉండాలని ప్రయత్నం చేస్తున్న శ్రీ గంటి వేణుగోపాల్ గార్కి, మిత్రసంఘ సభ్యులకు, మనసారా అభినందనలు! వారికి అనేక దశాబ్దాలక్రితమే నిత్యానుష్ఠానం ద్వారా ప్రేరణ కల్గించిన కీ॥శే॥ వాయువేగుల భాస్కరశర్మగారు, మా గురువర్యులు బ్రహ్మశ్రీ కూనపులి వేంకటాచలపతిశర్మ గారు మాకు ప్రాతఃస్మరణీయులు.

**"శ్రీ సహస్రలింగార్చన పూజావిధానం"** అనే ఈ అలౌకిక సాధనాన్ని భక్తజనులెల్లరూ సద్వినియోగం చేసుకోవాలని, పరమేశ్వరుని అనుగ్రహానికి పాత్రులు కావాలని, "శివో నస్సుమనాభవ" అని ప్రార్థిద్దాం!

హైదరాబాద్ — భవదీయుడు

04.02.2006 — **డా॥ రేమెళ్ళ అవధానులు**